# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయిస్



బి.ఎస్.ఎన్.ఎల్. (రిజిష్టర్ నెం. 4906)

తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్.



సర్క్యులర్ నెం.21/2025 రక్షా బంధన్ మరియు తేది. 08-08-2025

డియర్ కామ్రేడ్స్. స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలతో...

మన 3వ వేజ్ రివిజన్/పి.ఆర్.సి.పై అనుకున్నంతగా జరుగుట లేదు. మిగిలివున్న సభ్యులు చాలా నిరుత్సాహంగా వున్నారు. ముఖ్యంగా స్టాగ్నేషన్ సమస్య రోజు రోజుకు జటిలంగా మారినది. దాని మూలంగా గ్రూప్ -సి,డి ఉద్యోగులలో చాలా అసంతృప్తి వున్నది. తేది. 30-06-2025 తర్వాత వేజ్‌రివిజన్‌పై కొంత ఆశకల్గింది. ఇది వాస్తవం. మేనేజ్‌మెంట్ మరియు యూనియన్లు సుదీర్ఘంగా చర్చించిన తర్వాత ఒక నిర్ధారణకు వచ్చారు. కొన్ని స్కేళ్ళలో మార్పులు చేసి స్టాగ్నేషన్‌ను చివరి దశకు తేవాలని నిర్ణయానికి వచ్చారు. ఆ తరువాత 0% తో స్కేళ్ళు ఇచ్చినచో ఎంత ఖర్చు అవుతుంది. లేక 5% తో స్కేళ్ళు ఇచ్చినచో ఎంత ఖర్చు అవుతుంది. దీనికి సంబంధించిన లెక్కలు చేసి గత నెల మొదటి వారంలో సి.ఎం.డి. గారికి పంపించడమైనది. వారి నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నారు. అయినా అది ఒక కొలిక్కి రావడం లేదు. ఈ సందర్భంలో 29-07-2025న ఎన్.ఎఫ్.టి.ఇ. యూనియన్ అన్ని యూనియన్లు / అసోసియేషన్ల నాయకలను మన ఆఫీసుకు పిలిపించి 3 గంటలు సుదీర్ఘంగా చర్చించడమైనది. దానిలో ముఖ్యంగా 3వ వేజ్ రివిజన్ సాధించుటకు చేయాల్సిన కార్యక్రమాలు, ఈ మధ్యలో ఆన్‌లైన్ అటెండెన్స్ (ఫోటో) పై వచ్చిన గందర గోల పరిస్థితిని చర్చించారు. అదే విధంగా తమిళనాడు సి.జి.ఎం. గారు యూనియన్ / అసోసియేషన్లతో వ్యవహరిస్తున్న తీరును గూర్చి కూడా చర్చించడమైనది. సమావేశం తర్వాత అందరు కలిసి డైరెక్టర్ హెచ్.ఆర్. గారితో సుదీర్ఘంగా చర్చించడమైనది. వారి ద్వారా సి.ఎం.డి. గారికి కూడా తెలియపర్చనైనది. దానిపై వివరాలు తెలియాల్సి వుంది. కావున మనందరం ధైర్యం వదలకుండా పరిస్థితులను అర్థం చేసుకొని మెలగాలని కోరుచున్నాను. ఈ మధ్యలో కొందరు నాయకులు వాట్సాప్‌లో చాలా రాస్తున్నారు. దానివల్ల ఇంకా గందరగోళం ఏర్పడినది. ఇది మంచి పరిణామం కాదు.

2) తేది. 08-07-2025న విడుదలైన ఆన్‌లైన్ అటెండెన్స్‌పై డైరెక్టర్ హెచ్.ఆర్.తో అన్ని యూనియన్లు / అసోసియేషన్ల నాయకులు తేది. 29-07-2025న చర్చించారు. ఆ సమస్య ఒక కొలిక్కి రాగలదని ఆశిస్తున్నాను. ఇది ఎవరో ఒకరు చేసింది కాదు. కావున వాస్తవాలను గ్రహించి ఓపికతో వుండాలని కోరుతున్నాను.

3) పరీక్షల విషయంలో ఇది వరకు తెలియజేసినట్లుగా కాకుండా బి.ఎస్.ఎన్.ఎల్.మేనేజ్‌మెంట్ పరీక్షలు జరుపుటకు కొత్త ఏజెన్సీతో ఒప్పందం చేసుకున్నట్లు తెలిసినది. కావున ఆయా పరీక్షల గురించి నోటిఫికేషన్లు తొందరగా విడుదల కాగలవని తెలిసింది. దీనిలో ముఖ్యంగా ఖాళీలు గురించి ముందుగానే నిర్ణయించినట్లు తెలిసింది. పాత ఏజెన్సీ కాలపరిమితి ముగిసినందున కొంత ఆలస్యము జరిగినది. ఇది గ్రహించగలరని విజ్ఞప్తి.

4) ట్రాన్స్‌ఫర్ పాలసీ కూడా సి.ఎం.డి. గారి అనుమతి గూర్చి వేచి చూడడం జరుగుతున్నది.

5) తేది. 05-07-2025న మన రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు మరియు సెమినార్‌ను హైదరాబాద్‌లో ఘణంగా నిర్వహించడం జరిగింది. దీనికి మన సి.జి.ఎం.టి మరియు పి.జి.ఎం. లు ముఖ్య అతిధులుగా వచ్చారు. కానీ ఈ సమావేశాలలో రెండు పొరపాట్లు దొర్లినావి, (1) మన సి.జి.ఎం.టి. గారి పేరు సి. రత్నకుమార్ అని ముద్రితమైనది. కానీ వారు జి. రత్నకుమార్, ఐ.టి.ఎస్. గారని తెలియజేస్తున్నాను. (2) సమావేశం చివరలో ఒక 5, 6 మంది సభ్యులకు భోజన సదుపాయం చేయుటలో ఆలస్యం జరిగినది. అయినా 10 ని॥లలో ఆ సమస్య లేకుండా కా॥ మల్లేష్, కా॥ లక్ష్మయ్య గార్లు ఆ సమస్యను పరిష్కరింపచేశారు. అంతే గానీ ఎవరికి ఎటువంటి అసౌకర్యం కలుగ లేదు. పై రెండు విషయాలలో సర్కిల్ కార్యదర్శిగా నేను బాధ్యత వహిస్తాను. క్షమించాలి. ఈ సమావేశాలు సజావుగా జరగటానికి సహకరించిన వారందరికీ మరొక సారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

6) ఖమ్మం జిల్లాలో సొసైటీ ఎన్నికలు తేది. 08-08-2025న జరిగినవి. దానిలో ఎన్.ఎఫ్.టి.ఇ., మరియు వారి మిత్రబృందం అయిన ఎ.ఐ.జి.ఇ.టి.ఒ.ఎ, సేవా బి.ఎస్.ఎన్.ఎల్. మరియు బి.ఎం.ఎస్.లు కలిసి పోటీచేశారు. చివరకు 7 గురు డైరెక్టరు పోస్టులలో 5 పోస్టులు ఎన్.ఎఫ్.టి.ఇ. కూటమికి దక్కినవి. గెలిచిన నాయకులందరికి ఎన్.ఎఫ్.టి.ఇ. శుభాభివందనములు తెలియజేస్తున్నది. అదే విధంగా ఈ విజయానికి సహకరించిన వారందరికీ పేరు పేరున విప్లవాభివందనలు తెలియజేస్తున్నాను.

7) ప్రమోషన్ పాలసీ పై ఒక కమిటీ వేశారు. కమిటీలో చర్చించిన తరువాత అసలు విషయం తెలియగలదు. అప్పటి వరకు వేచి చూడాలని విజ్ఞప్తి. వీటిని సాధించుటకు మన యూనియన్ నిర్విరామంగా కృషి సల్పుతున్నది. భవదీయుడు,

ఎ. రాజమౌళి

(కా॥ ఎ. రాజమౌళి)
సర్కిల్ కార్యదర్శి,
ఎన్.ఎఫ్.టి.ఇ.తెలంగాణ

ఎన్.ఎఫ్.టి.ఇ. జిందాబాద్ - కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి - లాంగ్ లీవ్ బి.ఎస్.ఎన్.ఎల్.